క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా హనుమకొండ, వరంగల్, కాజీపేటలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి, వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. గోపాల్‌పూర్, మడికొండ, రాంపూర్ సబ్‌స్టేషన్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, యాదవనగర్, ఆర్‌ఈసీ, సోమిడి, కడిపికొండ సబ్‌స్టేషన్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వివరించారు. అలాగే, వరంగల్ ప్రాంతంలోని పోతన, ఆరెపల్లి, దేశాయిపేట, గొర్రెకుంట, మామునూర్, కరీమాబాద్, స్తంభంపల్లి ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, కాశిబుగ్గ, శాంతినగర్, మదీన వీధి ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

వెంకన్న సన్నిధిలో ఎమ్మెల్యే నాయిని దంపతులు



హన్మకొండ చౌరస్తా: పవిత్ర వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నీలిమారెడ్డి దంపతులు శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని సందర్శించారు. ఈమేరకు కుటుంబ సమేతంగా వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

ఇరువురిపై కేసు నమోదు

వరంగల్: నగరంలోని 14వ డివిజన్ ఎస్‌ఆర్‌నగర్ సర్వే నంబర్ 195లోని ప్రభుత్వ భూమిని చదును చేస్తున్న పల్లకొండ చందు, మొహమ్మద్ ముక్తార్‌పాషాపై కేసు నమోదు చేసినట్లు ఏనుమాముల ఇన్‌స్పెక్టర్ ఏ.రాఘవేందర్ తెలిపారు. 150 గజాల ప్రభుత్వ భూమి భూమిని చదును చేస్తున్నారని గిర్దావర్ కృష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

ద్విచక్ర వాహనం చోరీ

కాజీపేట: కాజీపేట రైల్వే క్వార్టర్స్‌లో ఇంటి ముందు నిలిపిఉంచిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బిహార్ రాష్ట్రానికి చెందిన అమ్ముల్.. రైల్వే ఈఎల్‌ఎస్‌లో లోకో టెక్నీషియన్‌గా పని చేస్తున్నారు. గురువారం రాత్రి విధులు ముగించుకుని వచ్చి ఇంటిముందు రోజులాగే బైక్ నిలిపి నిద్రకు ఉపక్రమించారు. శుక్రవారం ఉదయం లేచిచూడగా ద్విచక్ర వాహనం కనిపించలేదు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రిటైర్డ్ ఎంఈఓ దేవదానం మృతి



దేవదానం (ఫైల్)

విద్యారణ్యపురి: హనుమకొండ మండల రిటైర్డ్ ఎంఈఓ ఆర్.దేవదానం (79) అనారోగ్య సమస్యలతో శుక్రవారం మృతిచెందారు. మృతుడికి భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు. దేవదానం కుమారుడు ఆర్‌డీ.ప్రసాద్.. కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

కాళోజీ ఇంద్రనగర్ కాలనీ కమిటీ అధ్యక్షుడిగా కర్ణాకర్



కాజీపేట అర్బన్: కాజీపేట మండలం కడిపికొండలోని కాళోజీ ఇంద్రనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా సిలువేరు కర్ణాకర్‌ను కాలనీవాసులు శుక్రవారం ఎన్నుకున్నారు. ఈమేరకు కాలనీవాసులకు కర్ణాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలకు కుట్టుమిషన్ల బహూకరణ

ఖిలా వరంగల్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ ఫౌండర్ బొగ్గురావు రామకృష్ణ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలకు కిట్టుమిషన్లను శుక్రవారం బహూకరించారు. పేద మహిళలు, విద్యార్థినులకు ఉచితంగా కుట్టుశిక్షణ ఇచ్చేందుకు రూ.50 వేల విలువైన కుట్టుమిషన్లను కాశికుంట బాంబే రైస్‌మిల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాలోతు రాజ్‌కుమార్, నరేంద్రనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నెలగుర్తి ఉపేందర్‌రెడ్డి, దేశాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీపాద ఉషారాణికి అందజేశారు.

పార్టీ పేరుతో డబ్బుల వసూళ్లు

హసన్‌పర్తి: కాంగ్రెస్ పార్టీ పేరు చెబుతూ డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తప్పవని 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు హెచ్చరించారు. పార్టీ వంగపహాడ్ గ్రామశాఖ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, స్థానిక నాయకులకు తెలియకుండానే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న అరికెళ్ల సుమన్‌ను బహిష్కరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు ఆ పత్రాన్ని ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, జిల్లా పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డికి అందజేయనున్నట్లు డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు వివరించారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం

● 14వ డివిజన్ ఎస్‌ఆర్‌నగర్‌లో ఘటన



ప్రభుత్వ స్థలంలో మట్టి పోసిన ఆక్రమణదారులు

వరంగల్: నగరంలోని 14వ డివిజన్ ఎస్‌ఆర్‌నగర్‌లో దొంగే దొంగ అన్నట్లుగా పరిస్థితి మారింది. ఆరు నెలలుగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారనే ఆరోపణలు చేసిన వారే.. తాజాగా ఆక్రమణలకు యత్నించడం విస్మయానికి గురి చేస్తోంది. ఎస్‌ఆర్‌నగర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి తమ ఇంటి స్థలాల్ని ఇచ్చిన వారు డబుల్‌రూంలు తీసుకోవడమే కాకుండా ప్రభుత్వానికి తాము ఇచ్చిన స్థలం ఖాళీగా ఉండడంతో ఇవి మావే.. అని అనడంతో కబ్జాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఆంజనేయస్వామి ఆలయం పక్కనే ఉన్న స్థలంలో నిర్మాణాలు చేపట్టడం వల్ల కొంత మంది స్థానిక నాయకులు ఆక్రమించారని స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈఘటన ఇరువర్గాల మధ్య వివాదంగా మారడంతో రెవెన్యూ, పోలీసు అధికారులు వచ్చి ఆ భూమి ప్రభుత్వ భూమి అని నిర్ధారించి బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ఆరోపించిన యువకుల్లో ఇద్దరు గురువారం రాత్రి మైసమ్మ గుడి వెనకాల 6వ బ్లాక్ వాటర్ సంపు పక్కకు ఉన్న 150 గజాల స్థలంలో మట్టిపోశారు. ఈభూమిని ఇద్దరు ఆక్రమించుకునేందుకే మట్టి పోశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈవిషయాన్ని స్థానికులు తహసీల్దార్ ఇక్బాల్ దృష్టికి తీసుకెళ్లడంతో వీఆర్‌ఏ, ఆర్‌ఐ కృష్ణస్వామి, వీఆర్‌ఏ వినయ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ భూమి అని నిర్ధారించి ఏనుమాముల పోలీస్‌స్టేషన్‌లో ఆక్రమణకు పాల్పడిన వారిపై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

మత్తు పదార్థాల బారిన పడొద్దు

● వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్



మాట్లాడుతున్న ఏసీపీ నందిరాంనాయక్

దేశాయిపేట: విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా లాంటి మత్తు పదార్థాల బారిన పడొద్దని, విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ సూచించారు. ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేశాయిపేటలోని సీకేఎం కళాశాలలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గంజాయి అమ్మినా, సేవించినా 87125 84473 నంబరుకు సమాచారం అందించాలని అన్నారు. చదువు ప్రాముఖ్యత, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930, షీ టీమ్స్‌ల గురించి అవగాహన కల్పించారు. ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ షుకూర్, ప్రిన్సిపాల్ శశిధర్ రావు, అధ్యాపకులు, ఎన్‌ఎన్‌సీ కేడెట్లు, కళాబృందం ఇన్‌చార్జ్ ఉమెన్ ఏఎస్సై నాగమణి, హెడ్ కానిస్టేబుళ్లు విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, కానిస్టేబుల్ పూల్‌సింగ్, హోంగార్డులు శ్రీనివాస్, నారాయణ, విక్రంరాజు, చిరంజీవి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

● ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

కాజీపేట అర్బన్: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న గొప్ప ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు కొనియాడారు. 64వ డివిజన్ పరిధిలోని వినాయకనగర్ కాలనీలో రూ.3.5 కోట్ల స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి, కుర్ల మోహన్, శ్రీనివాసరెడ్డి, రఘుచందర్ పాల్గొన్నారు.
కాజీపేట అర్బన్: కడిపికొండలోని కాళోజీ ఇంద్రనగర్ అభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షుడు సిలువేరు కర్ణాకర్, ఉపాధ్యక్షుడు చీకట్ల సంపత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కక్కెర్ల అశోక్‌గౌడ్, కోశాధికారి కేతిరి రాజేందర్, కార్యదర్శి బండ కనకసాయిలు, సహాయ కార్యదర్శి కొనుకటి వెంకటయ్య , మహిళా అధ్యక్షురాలు నీలం రజినిని ఎమ్మెల్యే నాగరాజు శుక్రవారం సన్మానించారు.

తరగతి గది నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం



రామన్నపేట: నగరంలోని ఏవీవీ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణంలో భాగంగా తరగతి గది నిర్మాణానికి నగరానికి చెందిన దాతలు రిటైర్డ్ లైబ్రేరియన్ కూసం గోవిందరావు, ఆయన కుమారుడు కూసం మాధవరావు శుక్రవారం ఏవీవీ విద్యాసంస్థల కరస్పాండెంట్ చందా విజయ్‌కుమార్‌కు రూ.5 లక్షల విలువగల చెక్కును విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భుజేందర్‌రెడ్డి, ఏవీవీ విద్యాసంస్థ పాలకవర్గ సభ్యుడు ఎస్‌ఎస్‌వీఎన్ శర్మ, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఏవీవీ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, కేఎంసీ పీడీ ప్రభాకర్‌రెడ్డి, ఆడవాల గిరిధర్, పాఠశాల అకడమిక్ కో ఆర్డినేటర్ వాసుదేవులు, ఏవీవీ కళాశాల పీడీ గోపి, అధ్యాపకులు అనిత, శ్రీనివాస్, సంజీవ, శ్రీధర్, శ్రీనివాసరావు, రమాదేవి పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ దాడి

ఖిలా వరంగల్: అనుమతిలేని ఎస్‌ఆర్‌ఆర్‌తోటలోని పిండి వంటల తయారీ షాపుపై వరంగల్ టాస్క్‌ఫోర్స్ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా దాడి చేశారు. ఈ సందర్భంగా రూ.48 వేల విలువైన కార, బోందీ, చెగోడీలను స్వాధీనం చేసుకుని నిర్వాహకుడు ప్రిన్సి ముచేంద్రపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ కుమార్ వివరించారు.

వైన్ షాపులో చోరీ

ఖిలా వరంగల్: వరంగల్ - ఖమ్మం ప్రధాన రోడ్డుపై ఫోర్ట్‌రోడ్డు వై ఆకారం జంక్షన్ సమీపంలోని వజ్రా వైన్ షాపులో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. కౌంటర్‌లోని రూ.10వేల నగదును అపహరించినట్లు నిర్వాహకుడు లూనావత్ రమేష్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

నిబంధనల అతిక్రమణతోనే ప్రమాదాలు



సదస్సును ప్రారంభిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ

● ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ

కాజీపేట: ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వాహనాలను నడపడం వల్లే నిత్యం రహదారులపై ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని కాజీపేట మండలం సోమిడి శివారులోని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు ఏసీపీ అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు తదనంతరం కలిగే పరిణామాలపై విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపజేశాయి. కళాశాల డైరెక్టర్లు తాళ్ల వంశీ, చైతన్య, సీఐ నాగబాబు, ఎస్సై రామారావు, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఏట మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఏకాగ్రతతో వాహనం నడపాలి

ఖిలా వరంగల్: డ్రైవర్లు ఏకాగ్రతతో వాహనాలు నడపాలని ఎంవీఐలు జైపాల్‌రెడ్డి, శోభన్‌బాబు సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా వరంగల్ - నర్సంపేట రోడ్డులో వరంగల్ రవాణాశాఖ అధికారుల ఆధ్వర్యంలో టాటాఏస్, మినీట్రావెల్స్ వాహనాల డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రహదారి భద్రత.. ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు.

బీజేపీ మండల, డివిజన్ అధ్యక్షుల నియామకం

హన్మకొండ: హనుమకొండ జిల్లాలోని మండలాల, నగరంలోని డివిజన్ల అధ్యక్షులను బీజేపీ అధిష్టానం శుక్రవారం నియమించింది. వారితో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులను ప్రకటించింది. బీజేపీ సంస్థాగత, రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి పెద్దోళ్ల గంగారెడ్డి అధ్యక్షులు, కార్యదర్శులను ప్రకటించారు. ఏడు మండలాలు, 29 డివిజన్లకుగాను ఆరు మండలాలు 23 డివిజన్ల అధ్యక్షులను, జిల్లా కౌన్సిల్ సభ్యులను నియమించినట్లు బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ తెలిపారు. 4వ డివిజన్ డివిజన్ అధ్యక్షుడి బాల్నే రేవంత్, జిల్లా కౌన్సిల్ సభ్యుడి గొర్రె ఓంప్రకాశ్, 5వ డివిజన్ ఎర్రంరెడ్డి దివ్య, గోరంతల రాజ్‌కుమార్, 6వ డివిజన్ చింతల రఘుపతి, శనిగరం విజయ్‌కుమార్, 7వ డివిజన్ కొల్లూరి కళ్యాణ్, రావుల రాజేశ్ 9వ డివిజన్ కస్తూరి పవన్, వలస అశోక్, 11వ డివిజన్ ఠాకూర్ ఆకాశ్‌సింగ్, బక్కి సతీశ్, 29వ డివిజన్ ఓరుగంటి రఘు, దేవనూరి రాజ్‌గోపాల్, 31వ డివిజన్ కడవేరు శ్రీనివాస్, వద్దిరాజు వాణి, 47వ డివిజన్ గందసిరి శ్రీకాంత్, ఎండీ జరీనా, 48వ డివిజన్ బత్తుల వినయ్‌కుమార్, మామిడాల రమాదేవి, 50వ డివిజన్ కుడికాల ప్రసాద్, వలబోజు శ్రీనివాస్, 52వ డివిజన్ సంగరబోయిన ప్రకాశ్, జూలూరి పద్మ 54వ డివిజన్ కురిమిండ్ల రాధిక, కె.సదానందం, 57వ డివిజన్ హనుమాన తిరుపతిరెడ్డి, ఎం.మధుచంద్ర యాదవ్, 60వ డివిజన్ రోకుల సతీశ్, కటకం యాదగిరి, 61వ డివిజన్ మన్యం శ్రీనివాస్, గుగులోతు రవినాయక్, 62వ డివిజన్ మేకల శ్రావణ్‌కుమార్, భగవాన్ ఉపాధ్యాయ, 63వ డివిజన్ రేణికుంట్ల కళ్యాణ్ కుమార్, శనిగరపు చందర్, 15వ డివిజన్ ఎల్.ప్రభాకర్, బిల్ల రమేశ్, 16వ డివిజన్ జాలిగపు ప్రసన్న, గోదాసి అశ్విన్‌కుమార్, 17వ డివిజన్ బొజ్జం విజయ్‌కుమార్, వంగాల సత్యనారాయణరెడ్డి, ఆత్మకూరు మండలం ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, గట్టు వేణు, గీసుకొండ మండలం చొక్కం శ్రీనివాస్, ఎస్.జాన్ విక్రమ్, నడికూడ మండలం ఎరుకల దివాకర్, గోగుల రాజిరెడ్డి, పరకాల రూరల్ మండలం కాసగాని రాజ్‌కుమార్, ఎం.బాబు యాదవ్, పరకాల టౌన్ మండలం గాజుల నిరంజన్, మార్త రాజభద్రయ్య, సంగెం మండల అధ్యక్షుడిగా దామెరుప్పుల చంద్రమౌళి, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా కుమారస్వామి ఎన్నికయ్యారు.

స్థలాన్ని రక్షించాలని సంతకాల సేకరణ



సంతకాల సేకరణను ప్రారంభిస్తున్న ప్రదీప్‌రావు

వరంగల్: వరంగల్ లక్ష్మీపురంలోని ఆజంజాహి కార్మిక భవన పరిరక్షణ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు బీజేపీ నేత, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు తెలిపారు. కార్మిక భవన్ కూల్చిన స్థలంలో మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యుడు సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్ సమక్షంలో లక్ష సంతకాల సేకరణను ప్రదీప్‌రావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కార్మిక భవన పరిరక్షణ కమిటీ సభ్యులు ఆకెన వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల లక్ష్మణ్, డాక్టర్ కొణతం కృష్ణ, గంగుల దయాకర్, గంజి సాంబయ్య, మాటేటి అశోక్‌కుమార్, నాయకులు మార్టిన్ లూథర్, శివపటేల్, కొమాకుల నాగరాజు, కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

కేయూ క్యాంపస్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్, జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. రాష్ట్రంలో అనేక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు గణేష్, అజయ్, రాహుల్, మల్లేష్, సందీప్, ప్రణయ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ ఏటూరి జ్యోతికి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న వీసీ, రిజిస్ట్రార్, తదితరులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం అధిపతి, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్, ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ ఏటూరి జ్యోతి మృతదేహం వద్ద వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, తదితరులు శుక్రవారం నివాళులర్పించారు. హనుమకొండలోని లోటస్ కాలనీలో గురువారం రాత్రి జ్యోతి మృతిచెందిన విషయం తెలిసిందే. సంతాపం తెలిపిన వారిలో కేయూ స్పోర్ట్స్‌బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వెంకయ్య, కేయూ తెలుగు విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగం అధిపతి డాక్టర్ సదాశివ్, ఆల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ కేయూ మాజీ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, కాళోజీ ఫౌండేషన్, మిత్ర మండలి సాహితీ సంస్థల బాధ్యులు ఉన్నారు. శుక్రవారం సాయంత్రం హనుమకొండలోని శివముక్తి ధామం శ్మశాన వాటికలో జ్యోతి అంత్యక్రియలు నిర్వహించారు.

వైభవంగా ముక్కోటి ఏకాదశి పూజలు



కాజీపేట అభయాంజనేయ స్వామికి పూజలు చేస్తున్న రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి



మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు చేస్తున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, తదితరులు



వికాస్‌నగర్ గోదామాధవ ఆధ్యాత్మిక కేంద్రంలో పూజలు చేస్తున్న భక్తులు



శివనగర్‌లో సీతారామచంద్రస్వామి విగ్రహాలను దర్శించుకుంటున్న భక్తులు



గోవిందరాజులు గుట్ట దేవాలయంలో..



హసన్‌పర్తి: పూజలు చేస్తున్న భక్తులు

ముక్కోటి ఏకాదశిని నగర వ్యాప్తంగా ప్రజలు శుక్రవారం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులతో పలు ఆలయాలు కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం ద్వారా అర్చకులు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. - సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్తంగా

హామీలను నెరవేర్చాలి

హసన్‌పర్తి: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోల్లో పొందుపరిచిన అంశాలను ప్రభుత్వం నెరవేర్చాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హసన్‌పర్తి నాయబ్ తహసీల్దార్ రహీంకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్ది మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు మారం తిరుపతి, కిసాన్‌మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కిషన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, నాయకులు సత్యం, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సౌత్‌జోన్ క్రికెట్ పోటీలకు 'ఆర్ట్స్' విద్యార్థి

కేయూ క్యాంపస్: చెన్నైలోని యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్‌లో ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలకు హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థి కె.నిఖిల్ ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి తెలిపారు. ఈమేరకు కళాశాలలో నిఖిల్‌ను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయం

మామునూరు: సాఫ్ట్ స్కిల్స్, ఫైనాన్స్, అకౌంట్స్ విభాగాల్లో ఎంబీఏ విద్యార్థులకు నైపుణ్యం గల శిక్షణ ఇప్పించి జెన్‌ప్యాక్ట్‌లో ఉద్యోగం కల్పించడమే కంపెనీ ప్రధాన ధ్యేయమని వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాశ్, జెన్‌ప్యాక్ కంపెనీ జిల్లా ప్రతినిధులు విఘ్నేష్, మంజుల తెలిపారు. ఈమేరకు వరంగల్ బొల్లికుంట వాగ్దేవి విద్యాసంస్థలు, జెన్‌ప్యాక్ట్ సంస్థ మధ్య ట్రెనింగ్, ప్లేస్‌మెంట్స్‌కు సంబంధించిన అవగాహన ఒప్పందం జరిగిందని కళాశాల సెక్రటరీ డాక్టర్ దేవేందర్‌రెడ్డి తెలిపారు.

మేధావుల సదస్సును విజయవంతం చేయాలి

కేయూ క్యాంపస్: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్న మేధావుల సదస్సును విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్‌వీ హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ బైరపాక ప్రశాంత్ మాదిగ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీలోని గెస్ట్‌హౌస్ వద్ద ఎంఎస్‌ఎఫ్ కేయూ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనాథ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన వివిధ విద్యార్థి సంఘాల సమావేశంలో ప్రశాంత్ మాట్లాడారు.

అంగన్‌వాడీలో దుస్తుల పంపిణీ

ఖిలా వరంగల్: వరంగల్ 33వ డివిజన్ శాంతినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి ఆధ్వర్యంలో పిల్లలకు శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ ముస్కమల్ల అరుణ హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో 3 నుంచి 5ఏళ్లలోపు పిల్లలకు ఆటపాటలతో చక్కటి విద్యను అందించాలని టీచర్లకు సూచించారు. కార్యక్రమంలో సుకన్య, ఆశాదేవి, రమ, జ్యోతి, కమల, భవాని, భాగ్య, సుజాత, శారద, వనజ పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలి

వరంగల్: భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించాలని కాశిబుగ్గకు చెందిన నాయకుడు సముద్రాల పరమేశ్వర్ కోరారు. ఈమేరకు పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణకు శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. బీజేపీలో ఉంటూ బీజేవైఎం వరంగల్ ప్రధాన కార్యదర్శిగా రెండుమార్లు, జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉందని పేర్కొన్నారు.

'లక్ష దప్పులను విజయవంతం చేయాలి'

హసన్‌పర్తి: ఫిబ్రవరి 7న నిర్వహించనున్న వేయి గొంతులు.. లక్ష దప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు ఆరెపల్లి పవన్ పిలుపునిచ్చారు.

శాంతరాం కర్ణకు పర్యావరణ అవార్డు

హసన్‌పర్తి: పర్యావరణ అవార్డును హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట శాంతరాం కర్ణ అందుకున్నారు.

ముందస్తు సంక్రాంతి సంబురాలు

నగర వ్యాప్తంగా ముందస్తు సంక్రాంతి సంబురాలు శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు అందమైన ముగ్గులు వేశారు. భోగిపండ్లతో విద్యార్థులను ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



బన్ను న్యూరో హెల్త్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో సంక్రాంతి సంబురాల్లో డీసీఓ నీరజ



బాలసముద్రంలోని షైన్ స్కూల్‌లో చిన్నారులను భోగి పండ్లతో ఆశీర్వదిస్తున్న యాజమాన్యం



6వ డివిజన్ కిషన్‌పుర మాస్టర్‌జీ స్కూల్‌లో సంబురాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు



హసన్‌పర్తి: సంప్రదాయ దుస్తుల్లో ఏకశిల విద్యార్థులు, ఉపాధ్యాయులు



హనుమకొండ జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులతో ఉపాధ్యాయులు



కాశిబుగ్గ నరేంద్రనగర్ (గుడిబడి)లో సంక్రాంతి ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



కాజీపేట బాపూజీనగర్‌లో ఆపిల్ ప్లే స్కూల్‌లో సంక్రాంతి వేడుకల్లో చిన్నారులు, ఉపాధ్యాయులు